ADMISSIONS ARE IN PROGRESS 2024-25

Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.

Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations

INDIRA VIDYALAYA

Nursery to VII class, English Medium

Near Bodrai, Mahabubabad.

Cell: 9701912300, 9705412300



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 332 బుధవారం 27-11-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి

- ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లతో ఓటింగ్‌లో అవకతవకలు
- బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తాం
- కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, నవంబర్ 26:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లతో ఓటింగ్‌లో అవకతవకలు జరుగుతున్నాయని, వాటికి బదులుగా ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్స్‌నే వినియోగించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈవీఎంలలో ఎలాంటి లోపాలు లేవని, ఈవీఎంలకు వ్యతిరేకంగా వచ్చే ఫిర్యాదులను తాము ఎంటర్‌టైన్ చేయదల్చుకోలేదని కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజే ఖర్గే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.'ఈవీఎంలను పక్కన పెట్టాలంటే మనం అందరం ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. నేను ఎన్నికల గురించి మాట్లాడాలనుకోవడం లేదు. అయితే ఈవీఎంల కారణంగా పేద, బడుగు బలహీన వర్గాల ఓట్లు వృథా అవుతున్నాయి. వాళ్లంతా బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌నే కోరుకుంటున్నారు' అని ఖర్గే చెప్పారు. ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో జరిగిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. 'ఈవీఎంలు వాళ్ల దగ్గరే పెట్టుకోనివ్వండి. మాకు ఈవీఎంలు వద్దు. మేం బ్యాలెట్ పేపర్‌తో జరిగే ఓటింగ్‌ను కోరుకుంటున్నాం.' అని ఖర్గే అన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ కోసం రాహుల్‌గాంధీ మరోసారి భారత్ జోడో యాత్ర చేయాలని ఖర్గే కోరారు. బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని అన్నారు. అందుకోసం ఇతర రాజకీయ పార్టీలతో కూడా మాట్లాడుతామని చెప్పారు.



## తెలంగాణలో విమానాశ్రయాల

# అభివృద్ధి

- త్వరగా మూడింటి అభివృద్ధికి చర్యలు
- కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం చర్యలు
- త్వరగా పూర్తి చేస్తామని హామీ

**న్యూఢిల్లీ,నవంబర్26:** రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.. ముఖ్యంగా వరంగల్ ఎయిర్ పోర్టు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. భూ సేకరణ ఎంత తొందరగా పూర్తయితే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు చేపడతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణాలు చేపట్టాలని సీఎం ప్రతిపాదించారు.దిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశమయ్యారు. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటీ స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్ల వచ్చని ఆయన చెప్పారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే.. ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అదీకాక ఆదిలాబాద్‌కు ఓ వైపు చత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్రలు సరిహద్దులు ఉన్నాయన్నారు.

## గెలిస్తే..సరేసరి..లేకుంటే ట్యాంపరింగా?

### కెఎ పాల్ పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ,నవంబర్26:** గెలిస్తే ఇవిఎంలు మంచివి..లేకుంటే చెడ్డవా అంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈవీఎంలను రద్దుచేసి దేశవ్యాప్తంగా ఎన్నికల్లో మళ్లీ బ్యాలెట్ విధానాన్ని తీసుకుని రావాలంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈవీఎం విధానాన్ని రద్దు చేసి తిరిగి పేపర్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. విదేశాల్లో ఇప్పటికీ బ్యాలెట్ విధానాన్నే అనుసరిస్తున్నారని, భారత్ కూడా దాన్నే కొనసాగిస్తే బాగుంటుందని అన్నారు. అంతేకాకుండా.. ఎన్నికల సందర్భంగా దేశంలో రూ.వేల కోట్లలో అవినీతి జరుగుతోందని ఆరోపించారు.ఈ పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. 'ఇక్కడ ఏం జరుగుతోంది. మీరు గెలిస్తే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయలేదు అంటారు. ఓడిపోతే మాత్రం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ జరిగిందంటారు. బ్యాలెట్ విధానాన్ని అనుసరించిన మాత్రాన అవినీతి ఆగిపోతుందని మీరు చెప్పగలరా?' అని ప్రశ్నించింది. అనంతరం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది.

## నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు

**న్యూఢిల్లీ, నవంబర్ 26:**
ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యాణా రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం.. డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. డిసెంబర్ 10ని నామినేషన్లకు చివరి తేదీగా నిర్ణయించారు. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు. డిసెంబర్ 20వ తేదీన పోలింగ్ ఉంటుంది. అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారు. కాగా, ఏపీలో మోపిదేవి వెంకటరమణా రావు, బీదమస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన విషయం తెలిసిందే.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్

# విజయం ఖాయం

- రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదే
- ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతది
- పుడు ఏం జరుగుతుందో చెప్పలేం..
- కానీ నాలుగేళ్లు వేచి చూడాల్సిందే
- మీటింగులలో కేసీఆర్‌ను తిట్టటమే సిఎం పని
- దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు..
- ప్రజల దగ్గరకు పోతే జనాలు సీఎంను ఛీ కొట్టే పరిస్థితి
- కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది
- నేరెళ్ల బాధితులకు న్యాయం చేశాం..
- కేసీఆర్ మాత్రమే తెలంగాణ మనిషి.
- సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో కేటీఆర్

**సిరిసిల్ల, నవంబర్ 26:** ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే బీఆర్ఎస్ భారీ విజయం సాధించడం ఖాయమని కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదేనని.. ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతదన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని.. కానీ నాలుగేళ్లు వేచి చూడాల్సిందేనన్నారు. సిరిసిల్లలో ప్రజలు ఛీ కొట్టిన సరే అధికారులను అడ్డం పెట్టుకొని ఎగురుతున్న కాంగ్రెస్ సన్నాసులను గుర్తుపెట్టుకుంటామన్నారు. మొన్న సీఎం వేములవాడకు వచ్చాడని.. నాలుగు మంచి మాటలు చెబుతాడనుకున్నానన్నారు. బాలల దినోత్సవమైనా, రాజీవ్ సద్భావన యాత్ర అయినా, ఆయన పుట్టిన రోజు అయినా.. వేములవాడలో మీటింగ్ అయినా సరే కేసీఆర్‌ను తిట్టటమే పని అని.. దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు, కేసీఆర్‌పై తిట్లు ఇవి తప్ప నువ్వేం పీకినవ్ అంటూ మండిపడ్డారు. ప్రజల దగ్గరకు పోతే జనాలను సీఎంను ఛీ కొట్టే పరిస్థితి ఉందన్నారు. కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది అంటూ విమర్శించారు.నేరెళ్లలో ఒక సంఘటన జరిగిందని.. బాధితులకు న్యాయం చేసేందుకు తాను ప్రయత్నం చేశానన్నారు. వాళ్లను కలిశానని.. వీలైనంత వరకు సాయం చేశానన్నారు. మీరు రాజకీయం చేసే ప్రయత్నం చేశారని.. నెరేళ్ల ప్రజలంతా మొన్నటి ఎన్నికల్లో మాకే అత్యధిక ఓట్లు వేశారన్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులు అంటే ప్రజలతో తిట్లు తిన్నా సరే వారి మనసు గెలుచుకునే ప్రయత్నం చేయాలంటూ చురకలంటించారు. కొడంగల్‌లో రైతులు ఏం అడిగారు.. తమ భూములకు ఎక్కువ డబ్బులు ఇవ్వాలని కోరారన్నారు. తొమ్మిది నెలలుగా నిరసన చేస్తున్నారని.. ధర్నాలు చేస్తున్నారన్నారు. అయినా వాళ్లకు సీఎం సమయం ఇవ్వలేదన్నారు. సీఎం తమ్ముడు, మంత్రులు ఎవ్వరూ వాళ్లు బతిమాలినా పట్టించుకోలేదన్నారు. ఆఖరికి కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణకు వెళితే



నిరసన తెలిపారని.. అదే రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి.. ఉరికించి కొట్టేవారన్నారు. సీఎం కేవలం అదానీ, తన అన్న, అల్లుడు, బావమరిదికి అమృతం పంచేందుకు మాత్రమే పని చేస్తున్నాడని.. ప్రజల కోసం ఏమీ చేయలేదంటూ మండిపడ్డారు. 28 సార్లు ఢిల్లీకి పోయిండని.. ఫ్లైట్ ఛార్జీలు వృథా తప్ప 28 రూపాయలు కూడా తీసుకురాలేదన్నారు. ఎనిమిది 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని.. వారంతా 8 రూపాయల నిధులు లేదన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న పనులను గమనిస్తున్నారన్నారు.హైదరాబాద్‌లో ఓ ఆటో డ్రైవర్‌తో మాట్లాడితే ఈ ప్రభుత్వం పోయేందుకు ఏదైనా ఉపాయం లేదా అడుగుతున్నాడన్నారు.

## మహారాష్ట్ర కొత్త సీఎంపై

# సస్పెన్స్ కంటిన్యూ

– కొత్త ముఖ్యమంత్రిపై వీడని సందిగ్తత – గవర్నర్‌కు షిండే రాజీనామా సమర్పణ



**ముంబై, నవంబర్ 26:** మహారాష్ట్ర కొత్త సీఎంపై సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. ఫడ్నవిస్, షిండే మధ్య కుర్చీ నీదానీదా అన్నట్లుగా రాజకీయం సాగుతోంది. అయితే, ఫడ్నవీస్, అజిత్ పవార్‌తో కలిసి రాజ్‌భవన్‌కు వెళ్లారు షిండే. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ముంబైలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్‌కు రాజీనామా లేఖ సమర్పించారు. డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్‌తో కలిసి రాజ్‌భవన్‌కు వచ్చిన సీఎం షిండే తన రాజీనామాను అందజేశారు.మహారాష్ట్ర శాసనసభ పదవీకాలం నేటితో ముగియనున్న నేపథ్యంలో ముఖ్య మంత్రి పదవికి ఏక్‌నాథ్ షిండే రాజీనామా చేశారు. గవర్నర్ రాజీనామాను ఆమోదించి, కొత్త ముఖ్యమంత్రిని నియమించే వరకు తాత్కాలిక ముఖ్యమంత్రిగా ఏకనాథ్ షిండేను నియమిస్తూ లేఖను అందజేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా వ్యవహరించాలని గవర్నర్ ఏక్నాథ్ షిండేను ఆదేశించారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన, ఎన్సీపీల మహాకూటమి విజయం సాధించింది. నవంబర్ 23 న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 'మహాయుతి' కూటమి భారీ మెజారిటీ సాధించింది. మహాకూటమిలో భాగమైన బీజేపీ 132 సీట్లు, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 57 సీట్లు, అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) 41 సీట్లు గెలుచుకున్నాయి. అదే సమయంలో, మహా వికాస్ అఘాడిలో చేరిన శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) గరిష్టంగా 20 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ 16 స్థానాలు, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్‌చంద్ర పవార్) 10 స్థానాల్లో గెలుపొందాయి. సమాజ్‌వాదీ పార్టీ రెండు స్థానాల్లో గెలుపొందగా, ఇతరులు 10 స్థానాల్లో విజయం సాధించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. సీఎం పదవికి సంబంధించి ముంబైలో పలు దఫాలుగా సమావేశాలు జరిగినా ఢిల్లీలో ఖరారు కావాల్సి ఉంది. బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనడానికి ఢిల్లీకి వచ్చారు. అయితే భారతీయ జనతా పార్టీ పెద్దలు ఎవరినీ కలవకుండా ముంబైకి తిరిగి వచ్చారు. బీజేపీ అగ్రనేతలెవరినీ ఆయన కలవలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## మాగనూరు స్కూల్లో వికటించిన మధ్యాహ్న భోజనం

- 21మంది విద్యార్థులకు అస్వస్థత..
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**నారాయణపేట,నవంబర్26:** నారాయణపేట జిల్లా మాగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మరోసారి మధ్యాహ్న భోజనం వికటించి 21 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులు రోజు మాదిరిగానే మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం తిన్న తర్వాత 21 మంది విద్యార్థు లు అస్వస్థతకు గురవడంతో వెంటనే వారిని మాగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.గత బుధవారం ఇదే పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనకు కారణాలపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రధానోపాధ్యాయుడు,ఎంఈవో మురళీధర్‌రెడ్డి, భోజన నిర్వహణ ఇన్‌ఛార్జి హెచ్‌ఎం బాపురెడ్డిలను సస్పెండ్ చేస్తూ పాఠశాల విద్యా సంచాలకుడు ఈవీ నర్సింహారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఆ పాఠశాల మధ్యాహ్న భోజన ఏజెన్సీని రద్దు చేశారు. ఆ ఘటన మరువక ముందే మరో 21 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలు కావడం గమనార్హం. నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్‌పాయిజన్ జరగడంపై మాజీ మంత్రిహరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. ఫుడ్‌పాయిజన్ జరిగి 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై పది రోజులు కూడా గడవకముందే మళ్లీ ఫుడ్‌పాయిజన్ జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్‌పాయిజన్ జరగడంపై హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. ఫుడ్‌పాయిజన్ జరిగి 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై పది రోజులు కూడా గడవకముందే మళ్లీ ఫుడ్‌పాయిజన్ జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను మానుకోవాలి

## సంయుక్త కిసాన్ మోర్చా, జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో భారీ




**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 26 :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఇచ్చిన దేశవ్యాప్త నిరసనలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ నుండి భారీ ర్యాలీ ప్రారంభమై ముకుంద దియోటర్ ముందు నుండి ఏరియా హాస్పటల్ మీదుగా తహసీల్దార్ కార్యలయం వరకు నిర్వహించారు.

అనంతరం ఈ కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా గుజ్జు దేవేందర్,మేక వీరన్న గునుగంటి రాజన్న, హలవత్ లింగన్న శివారపు శ్రీధర్, బిళ్ళ కంటి సూర్యనారాయణ,సనప పోమ్మయ్య మండల వెంకన్న,బిఅజయ్ సారధి రెడ్డి , గౌని ఐలన్న పాయం చిన్న చంద్రన్న, .మాధర్,కంచ వెంకన్నలు పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల మూలంగా దేశ ప్రజలు, రైతులు,కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని మండి పడ్డారు. నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం, కార్మిక హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని అన్నారు , రుణమాఫీ చట్టం తీసుకురావాలని అన్నారు. కార్పొరేట్ శక్తుల, బహుళజాతి సంస్థలపై ఉన్న ప్రేమ దేశ ప్రజలపై మోడీ ప్రభుత్వానికి లేదని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. మోటార్ రంగ కార్మికులకు 12 వేల ఆర్థిక సహాయం, రైతు రుణమాఫీ, ఫించన్లు పెంపు, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సహాయం లాంటి హామీలు నీటి బుడగలు గానే మిగిలాయని ఎద్దేవా చేశారు. రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ లగచర్ల లాంటి ప్రాంతాల్లో ఫార్మా కంపెనీల కు రైతు సాగు భూములను బలవంతంగా గుంజుకుంటుందని అన్నారు , ప్రశ్నించిన రైతులపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తోందని అన్నారు. అన్ని రకాల రైతు పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజుకు 600 రూ,,లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జి. శక్రు,జడ సత్యనారాయణ,రేషపల్లి నవీన్, కొత్తపల్లి రవి, ఎస్కె.బాబన్న, పర్వత కోటేష్ ,ఏపూరి వీరబద్రం,చింతకుంట్ల వెంకన్న,జిట్టబోయిన రామచంద్రు,ఎస్కె తాజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సబ్బితం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి

# దేవాలయాన్ని సందర్శించిన మంత్రి కొండా సురేఖ

**మంత్రి సురేఖ కు ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**

**-దేవాదాయ శాఖ సిజిఎఫ్ నిధుల నుండి రూ. 50 లక్షలతో దేవాలయాభివృద్ధికి చేపట్టనున్న పనులకు మంత్రి శంకుస్థాపన**

**గత ప్రభుత్వం ఆడంబరాలకు పోయిందే తప్ప భక్తుల కష్టాలను పట్టించుకోలేదన్న మంత్రి**

**తొలి సమయం భూపాలపల్లి నవంబర్ 26:**
పెద్దపల్లి జిల్లా సబ్బితం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ నేడు సందర్శించారు. దేవాలయ సందర్శనకు వచ్చిన మంత్రి సురేఖ గారికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు రంగాపూర్ గ్రామం వద్ద ఘనస్వాగతం పలికారు. కళాకారుల కోలాటాల మధ్య రంగాపూర్ నుండి సబ్బితం తీసిన ర్యాలీలో మంత్రి సురేఖ పాల్గొన్నారు. జననీరాజనాల నడుమ మంత్రి కొండా సురేఖ ప్రజలకు అడుగడుగునా అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. దేవాలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ నిర్వాహకులు, పండితులు వేద మంత్రాల నడుమ పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ సీతారామచంద్రులు, ఆంజనేయ స్వామి వారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం దేవాదాయ శాఖ సిజిఎఫ్ నిధుల నుండి రూ. 50 లక్షలతో దేవాలయాభివృద్ధికి చేపట్టనున్న పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ రోజు సబ్బితంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాభి వృద్ధికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్ని చ్చిందని అన్నారు. దేవాదాయ శాఖ సిజిఎఫ్ నిధుల నుండి 50 లక్షల రుపాయలను దేవాలయాభివృద్ధికి వెచ్చిస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. శ్రీ సీతారామాం జనేయ స్వామి దేవాలయానికి వున్న ప్రాశస్త్యం దృష్ట్యా దేవాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ఓదెల మల్లిఖార్జున స్వామి దేవాలయానికి అనుబంధ ఆలయంగా దేవాదాయ శాఖ నుండి ప్రతి నెల ఇరవై వేల రూపాయలను శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాయలయా నికి మంజూరు చేస్తున్నట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. ధూప దీప నైవేద్యం పథకాన్ని దేవాల యానికి వర్తింపజేస్తామని ప్రకటించారు. గ్రామస్తులందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావడం పట్ల మంత్రి సురేఖ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని 260 దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం సాయం అందుతున్నట్లు మంత్రి తెలిపారు. అర్హత వున్న దేవాలయాలను దేవాదాయ శాఖ



పరిధిలోకి తీసుకుంటామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. భక్తులకు సాంత్వన చేకూర్చే దిశగా దేవాలయాను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. గత ప్రభుత్వం ఆడంబరాలకు పోయిందే తప్ప భక్తుల కనీస సౌకర్యాలను పట్టించుకోలేదని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయాల్లో భక్తుల సౌకర్యాలకు పెద్దపీట వేసిందని అన్నారు. యాదాద్రి, వేములవాడ, భద్రాచలం దేవాలయాలతో పాటు ఇతర దేవాలయాల్లో కనీస సౌకర్యాలను బాగా అభివృద్ధి చేసినట్లు మంత్రి సురేఖ తెలిపారు. యాదాద్రి దేవాలయ విమాన గోపురానికి స్వర్ణ తాపడంతో పాటు, వేములవాడ దేవాలయ విమాన గోపురానికి స్వర్ణ తాపడం పనులు త్వరలో చేపడతామని మంత్రి సురేఖ తెలిపారు. దేవాలయాలకు సంబంధించిన నిధులు, ఆలయ భూముల రక్షణకు కట్టుదిట్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, కలెక్టర్ శ్రీహర్ష, ఆలయ ఛైర్మన్ మందల సుభాషిణి రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంకా సిద్ధాంత్ దాతృత్వం అభినందనీయం : అంద్రు రవీందర్ రెడ్డి

## జిల్లా విద్యాశాఖ అధికారి అండ్రు రవీందర్‌రెడ్డి




ప్రసంగిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి



విద్యార్థుల అల్పాహారం కొరకు జిల్లా విద్యాశాఖ అధికారికి చెక్కును అందిస్తున్న దాత : సంకా సిద్ధాంత్

**తొలి సమయం మహబూబాద్ నవంబర్ 26:**
మండలంలోని మాధవాపురం ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు దాత సంకా సిద్ధాంత్ ఎన్నా ఆర్ ఐ ( యు ఎస్ ఏ )ప్రత్యేక తరగతుల నిర్వహణ సందర్భంగా వారి అల్పాహారం కొరకు నాలుగు నెలలకు సరిపోను 15 వేల రూపాయల చెక్కును డి ఈ ఓ కు అందించారు మరియు ప్రతి విద్యార్థికి ఆల్ ఇన్ వన్ పుస్తక పంపిణీ, జామెట్రీ బాక్స్, పరీక్ష కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ అంద్రు రవీందర్ రెడ్డి గ మాట్లాడుతూ దాతృత్వం అనేది మానవునికి ఒక గొప్ప గుణంఅన్నారు అది దేవుడిచ్చిన వరంఅని , అది విశాల హృదయంఉన్న సంకా సిద్ధాంత్ లాంటి వారికి మాత్రమే సాధ్యమవుతుందని ' అన్నారు.ఈ సందర్భంగా వారు దాతను అభినందించి 15వేల రూపాయలలి చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంకా బద్రి నారాయణ అందించారు.స్టడీ మెటీరి యల్ పంపిణీ అనంతరం డిఈఓ గారు మాట్లాడుతూ "విద్యార్థులు రాబోయే మూడు నెలలు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ స్పెషల్ క్లాస్ లను సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులందరూ 9.8 పైగా జీపీఏ సాధించాలని" ఆకాంక్షించారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడానికి ఇంకా ఎంతో మంది దాతలు ముందుకు రావాలని అప్పుడే కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు రాబట్టగలవని అన్నారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో 10/10 జీపీఏ సాధిస్తామని అతిథులకు హామీ ఇచ్చారు.ప్రధానోపాధ్యాయులు సంకా బద్రి నారాయణ గారి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీ బి.అప్పారావు గారు , ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ లచ్చిరాం నాయక్ గారు, పాఠశాల ఉపాధ్యాయ బృందం స్నేహలత, నాగయ్య, రమాదేవి , పరమాత్మ చారి, బాబురెడ్డి, కాపరబోయిన సుజాత, సౌభాగ్య, హైమావతి, వీరన్న, మమత, గ్రామ పెద్దలు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు వీరలక్ష్మి ,కామాక్షి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన రక్షక భటులు



**హైదారాబాద్ డిస్క్ నవంబర్ 26:**
ఫిర్యాదుదారునిపైహైదరాబాద్ నగరంలోని బండ్లగూడ రక్షక భటనిలయంలో నమోదయిన కేసును మూసివేయడానికి సహా యం చెయ్యడం కోసం రూ.30000/- డిమాండ్ చేసి, రూ. 17000/-లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడిన బండ్లగూడ రక్షక భట నిలయంలో పనిచేస్తున్న ఎస్.ఐ - ఆర్.పవన్, కానిస్టేబుల్‌లు-సి.హెచ్.రామకృష్ణబి. సంతోష్." "ఎవరైనా లంచం అడిగితే 1064 కు డయల్ చేసి అవినీతి నిర్మూలనకు సహకరించాలని ఏసిబి అధికారులు కోరారు.

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేసిన**

# మంత్రి కొండా సురేఖ

**అతిథిదులుగా హాజరైన మంత్రి సీతక్క,**

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



**తొలి సమయం భూపాలపల్లి నవంబర్ 26**
జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపురం మండలం వెళ్తుర్ల పల్లి క్రాస్ నుండి గుర్రం పేట వరకు 15 కోట్ల రుపాయాలతో నిర్మించనున్న బి.టి రోడ్డు, హై లెవల్ వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా దనసరి అనసూయ సీతక్క, ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావుతో పాటుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్


# పాలకులదే పాపం

## మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,నవంబర్26:** జేఎన్‌జే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ విషయంపై మంగళవారం హైదరాబాద్‌లో బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవించాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణమని విమర్శించారు. 7 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్‌జే హౌసింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరంగా ఉన్నాయని వాపోయారు. ఇండ్ల స్థలాలడిగితే లాఠీలతో కొట్టించారని ఆక్షేపించారు. ప్రశ్నించే జర్నలిస్టులను వారి వృత్తిలో కొనసాగకుండా అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని బండి సంజయ్ గుర్తుచేశారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్య ఫలితమే నేటి సుప్రీంకోర్టు తీర్పు. ఈ రెండు పార్టీలు జర్నలిస్టులను రోడ్డు పాల్జేయడమే కాకుండా చేతికి వస్తుందని వేయికళ్లతో ఎదురు చూసిన ఇండ్ల స్థలాలను చేతికి అందకుండా చేశాయి. జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకున్నాయి. సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టు కుటుంబాల బాధ వర్ణణాతీతం. అసలు జర్నలిస్టులు చేసిన తప్పేమిటి. ఈ రెండు పార్టీలకు జర్నలిస్టులపై ఎందుకంత కక్ష. పైసాపైసా కూడబెట్టి డబ్బులు చెల్లించినా ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా 17 ఏళ్లు జాప్యం చేస్తారా. నేటి సమాజంలో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి. చాలీచాలని జీతాలతో బతుకీడుస్తున్నారు. అయినా తమ వార్తలతో నిరంతరం సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు అహర్నిశలు తపన పడతున్నారు. ప్రభుత్వం వాళ్లకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అన్యాయం చేస్తోంది. వాళ్లకు హెల్త్ కార్డులు కూడా పనిచేయడం లేదు. ఉండటానికి ఇండ్లు లేక అ÷-దదె కట్టలేక, పిల్లల ఫీజులు కూడా చెల్లించే స్థోమత లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు.

# మంత్రి క్యాంప్ కార్యాలయంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తొలి సమయం ఖమ్మం నవంబర్ 26:**
రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి వేడుకలు కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవిప్రసన్న కేక్ కట్ చేసి ప్రసాద్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లాలో కాంగ్రెస్ గెలుపు కోసం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడిగా ప్రసాద్ రెడ్డి చేసిన కృషి అందరికి తెలిసిందేనని, అన్న రాముడి కోసం లక్ష్మణుడు ఎన్ని పనులు చేసాడో తెలియదు కానీ ప్రస్తుతం అన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన మాట కోసం ప్రసాద్ రెడ్డి చేసిన, నిర్వహిస్తున్న గురుతర భాద్యతలు జిల్లా వాసులకు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, పెదబాబు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కౌన్సిలర్ లు తలుగు




అనిల్, మాజీ ఏఎంసి చైర్మన్ భూక్య రాంబాబు, మాజీ ఎంపీటీసీ పూనెం శ్రీను, కాంగ్రెస్ నాయకులు జాలే జానకి రెడ్డి, సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, బాల ప్రసాద్, సుందర్ రావు, క్లాసిక్ రమణ, రాము, హైమావతి, శాంతి, మైనార్టీ కార్యదర్శి మహమ్మద్ గౌస్, జానీభాయ్, రామకృష్ణ, జోషి, రియాజ్, వెంకటేష్, అక్బర్, సత్యరాజ్, సత్యనారాయణ రెడ్డి, మతిన్, పవన్, రామ్మూర్తి, శ్రీను, సాయి, హరి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ధార్మిక వతావరణంలో అయ్యప్పలకు మహా అన్నదానం!

**- అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది!**

**- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్. - చిలకల వెంకట నరసయ్య యాదవ్.సింహాద్రి యాదవ్**





**తొలి సమయం ఇల్లందు నవంబర్ 26:**
పండితాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ గారి ఇంటి వద్ద అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని కుల మతాలకతీతంగా అందరూ భగవంతుని ఆశీస్సులు పొందాలని. ప్రతి మనిషి జీవితంలో ఒక్కసారైనా అన్నదానం నిర్వహించాలని ఆయన కోరారు. అనంతరం మండల పరిధిలోని స్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు జక్కంపూడి ఉపేంద్ర స్వామి. మెండ్రు పుల్లయ్య స్వామి. ధనియాకుల హనుమంతరావుస్వామి. తొండల ముత్తయ్య స్వామి బొమ్మగాని నాగేంద్రబాబు స్వామి. మేకల మహేష్ బాబు స్వామి. బి నాగరాజు స్వామి. శేఖర్ స్వామి. తిరుమలరావు స్వామి. ఎల్లయ్య స్వామి. అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్. యువజన సంఘం నాయకులు చిత్తూరు సింహాద్రి యాదవ్. సత్తి వెంకన్న యాదవ్. బండారు ప్రభాకర్ యాదవ్. జిల్లా నాయకులు తోటకూర శివయ్య. గ్రామ పెద్దలు అంబడిపూడి వెంకటేశ్వర్లు. బానోతు నరసింహ నాయక్. ధరావతులాలు. శీలం పుల్లయ్య. జక్కంపూడి వెంకటేశ్వర్లు. మేకపోతుల మహేష్ గౌడ్. ఎస్.కె ఫతేమహ్మద్. అంబటిపూడి సత్యనారాయణ. చల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**సీపీఎం రాష్ట్ర నేత ఏ జే రమేష్**




**తొలి సమయం ఇల్లందు నవంబర్ 26 :**
ఇల్లందు పోరాటాలకు పురిటిగడ్డ, నల్లని బంగారాన్ని బొగ్గు గనుల నుండి వెలికి తీసి ఈ దేశానికి వెలుగులనిచ్చిన బొగ్గుట్ట లో జిల్లా పార్టీ మహాసభలు జరుగనున్నాయి. సీపీఎం పార్టీ పుట్టిన నాటినుండి గత మహాసభ వరకు పార్టీ జిల్లా స్థాయి మహాసభలు జరుగ లేదని నేటి మహాసభలకు ఇల్లందు వేదిక కానుంది. పట్టణ మండల ప్రజలు మేధావులు వ్యాపార వాణిజ్య సంస్థలు డాక్టర్లు లాయర్లు విద్యా సంస్థల అధినేతలు ఉపాధ్యాయ ఉద్యోగ,కార్మికులు హార్ధికంగా ఆర్థికంగా సహకరించాలని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జే రమేష్ కోరారు. స్థానిక ఏలూరి భవన్ లో సుల్తానా అధ్యక్షతన జరిగిన పార్టీ మండల వర్క్ షాప్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత మూడేళ్ళ లో పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాలను,ఉద్యమాలను సమీక్ష చేసుకొని, రాబోయే మూడేళ్ళ లో పార్టీ తీసుకొనే కర్తవ్యాలను రూప కల్పన కు ఇల్లందు వేదిక కానుందని ఆయన అన్నారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూ పార్టీ మండల కార్యకర్తలు మహాసభలు విజయవంతం కోసం మొక్కవోని దీక్షతో పనిచేయాలని సూచించారు. ఈ వర్క్ షాప్ లో రిపోర్టు ను మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ ప్రవేశ పెట్టారు. ఇందులో మండల కార్యదర్శి వర్గ సభ్యులు తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, మండల కమిటీ సభ్యులు షేక్ ఖాదర్, ఆలేటి సంధ్య, కే మరియా, మాదారపు వెంకటేశ్వర్లు, ఎం డి అబ్బాస్,మొలుగు శ్రీనివాస్, కోడెం బోస్, తాళ్లూరి పద్మ, కడారి వెంకటమ్మ,సత్యనారాయణ కోరి, జీ వెంకన్న, పల్లి సుజాత, బీ సంతోష, కమల,హసీనా, సాధిక్, ఎన్ శ్రీనివాస్,యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య స్కూల్ ఆధ్వర్యంలో సేఫ్ ఇండియా స్మార్ట్ లివింగ్ ర్యాలీ




**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 26:**
శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో సేఫ్ ఇండియా స్మార్ట్ లివింగ్ ర్యాలీ నిర్వహించారు స్థానిక కృష్ణ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పట్టణ పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీ తీశారు ఈసందర్భంగా స్కూల్ నిర్వాహకులు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికి తీసుకోవలసిన జాగ్రత్తలు అవగాహనను ప్రజల్లో పెంపొందించడం తమ లక్ష్యమని తెలియజేశారు. విద్యార్థులందరూ ఇటువంటి కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొనాలి అన్నారు, సామాజిక బాధ్యతని నిర్వర్తించే విధంగా ప్రజలకు తెలియ జేశారు ర్యాలీ అనంతరం జరిగిన సమావేశంలో శ్రీ చైతన్య వన్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ దాసరి మధు మాట్లాడుతూ తరగతి గదిలో నాలుగు గోడల మధ్యన జరిగే కరికులం మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతను విద్యార్థుల్లో పెంపొందించడమే తమ లక్ష్యం అన్నారు. ప్రస్తుత ఉన్న సమాజంలో ఎంతోమంది చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకోక పోవడం వలన యాక్సిడెంట్లు జరిగి తమ ప్రాణాలను కోల్పోవడం కాకుండా ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి దాపురిస్తోంది అన్నారు కావున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తమ ప్రోగ్రాం ద్వారా అవగాహన కలగాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పార్టీ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ కృష్ణారావు డీన్ నరేష్ గారు సి ఇన్చార్జి లక్ష్మీనారాయణ పి ఈ టి యాకన్న విద్యార్థిని విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో డ్రగ్స్ కలకలం



**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ నవంబర్ 26 :**
యాదగిరిగుట్ట మండలం రామాజీపేట యాదాద్రి లైఫ్ సైన్సెస్ కెమికల్ ఫ్యాక్టరీలో భారీగా డ్రగ్స్ తయరి చేస్తున్నట్టు గుర్తించిన పోలీసులు. పోలీసుల అదుపులో ఆరుగురు నిందితుల ఉన్నట్లు సమాచారం. యాదగిరిగుట్ట నుండి హైదరాబాద్ తరలిస్తుండగా భువనగిరి మండలం గూడూరు టోల్ గేట్ వద్ద పోలీసులకు పట్టుబడ్డ డ్రగ్స్ ముఠా సభ్యులు. గతకొంత కాలంగా గుట్టు చప్పుడు కాకుండా ఎపిడ్రిన్ అనే డ్రగ్ తయారీ చేస్తున్నట్లు సమాచారం. యాదగిరిగుట్ట కేంద్రంగా తయారు చేస్తున్న ఈ డ్రగ్ నీ హైదరాబాద్ మరియు ముంబై తరలిస్తున్నట్లు సమాచారం. నిన్నటి నుండి యాదాద్రి భువనగిరి డిసిపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న సోదాలు.

# మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శం



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 26:**
డోర్నకల్ మండలం కేంద్రంలో మహిళా శక్తి క్యాంటీన్ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి తోడ్పాటు అందించే ఒక ప్రయత్నమే. “ఇందిరమ్మ మహిళ శక్తి క్యాంటీన్ అన్నారు. ఆ ఇందిరమ్మ స్ఫూర్తితో...ప్రతి మహిళ స్వావలంబనసాధించాలన్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గరి సంకల్పం అన్నారు. ఇందిరమ్మ...ప్రతి మహిళకు ఆదర్శం అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతుంది. అన్నారు. ఈ ఏడాది మహిళలకు వడ్డీ లేని రుణాలు25 వేల కోట్ల రూపాయలు పంపిణీ చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. అన్నారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో మహిళలకు లక్ష కోట్ల రూపాయల రుణాలు వడ్డీ లేకుండా ఇస్తాం మన్నారు.

# రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ



**తొలి సమయం టేకులపల్లి నవంబర్ 26:**
ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించి, విద్యార్థి దశ నుంచే రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలని హెచ్ఎం,ఎం.జ్యోతిరాణి సూచించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని ఈరోజు టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి రాజ్యాంగం యొక్క ప్రాధాన్యత గురించివిశదీకరించారు. విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. హెచ్ఎం,ఎం.జ్యోతిరాణి టీచర్లు జర్పుల పద్మ,నీరజ షారోన్, ఎండిఎం వర్కర్లు సరోజ, పార్వతి పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి అల్ ఇండియా పోలిస్ డ్యూటీ మీట్‌కి మహబూబాబాద్ నుండి అంజయ్య ఎంపిక

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 26 :**



జార్ఖండ్ రాంచీ లో 2025 జనవరి 13 నుండి 17 వరకు జరిగే అల్ ఇండియా పోలిస్ డ్యూటీ మీట్ 2నెలలు సెక్యూరిటీ వింగ్ మొయినాబాద్ లో ఇంటలిజెన్స్ ఎస్పీ రామకృష్ణ గారి ఆధ్వర్యంలో ట్రైనింగ్ కు ఎంపికయ్యారు తెలంగాణ రాష్ట్రం నుండి బాంబ్ స్క్వాడ్ తనిఖీల్లో లో భాగంగా రూం సెర్చ్ విభాగానికి ఎంపికయ్యారు, ఈ సందర్భంగా ఈరోజు మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య గారిని మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ కార్యక్రమం లో ఆర్.ఐ అడ్మిన్ అనిల్ పాల్గొన్నారు.

